బాబాసాహెబ్‌కు ఘన నివాళి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ఘనంగా అంబేద్కర్ జయంతి

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- పాల్గొన్న కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నేతలు

మహదేవపూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నమస్తే నెట్‌వర్క్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ములుగు కలెక్టరేట్, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ భవేశ్ మిశ్రా హాజరై అంబేద్కర్ యువజన సంఘం జెండా, బహుజనుల జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, మాదిగ హక్కుల పోరాట సమితి, సమతాసైనిక్‌దళ్ సంఘాలతో పాటు ఆయా కుల సంఘాల నాయకులు, ఆయా శాఖల జిల్లా అధికారులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లా ప్రేమ్‌సాగర్, ఆయా శాఖల జిల్లా అధికారులు సునీత, నరేశ్ కుమార్, డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు. ఎస్పీ కిరణ్‌ఖరే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేశ్‌కుమార్, ఎస్సైలు పవన్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాకతీయ సివిల్ కాంట్రాక్టు అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కూనూరు సురేష్ కుమార్, బల్లా మహేందర్

మంగపేట: మండలకేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వాజేడు : అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న మోట్లగూడెం గ్రామస్తులు

చిట్యాల : అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ గొర్రె సాగర్

ఏటూరునాగారం: అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకల్లో పాల్గొన్న నాయకులు

భూపాలపల్లి రూరల్ : అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న జీఎం అజీజ్ హుస్సేన్

పాల్గొన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్వర్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ, సీపీఎం కార్యాలయాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి బండు సాయిలు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు మోటపలుకుల రమేశ్ పాల్గొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన వేడుకలకు జీఎం అజీజ్ హుస్సేన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేశారు. ఈ సందర్భంగా స్కూల్స్, గనులు, వివిధ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి జీఎం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం షణ్ముఖ జ్యోతి, డీజీఎం అజ్మీరా తుకారాం పాల్గొన్నారు.ములుగులో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్‌టీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పోరిక శ్రావణ్‌కుమార్, విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో పాణిని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మంత్రి సీతక్క తనయుడు సూర్య, నాయకుడు బాదం ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో వేర్వేరుగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. చిట్యాల మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్రె సాగర్ పాల్గొన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్‌వో రాజ్‌కుమార్, ఉద్యోగులు ప్రభాకర్, రమేశ్, విశ్వనాథం పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, రంజిత్, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లిలో యువజన సంఘం ఆధ్వర్యంలో 200 మంది ర్యాలీ తీశారు. జయంతి వేడుకల్లో ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గణపురం మండలం కేటీపీపీలో సీఈ సిద్ధయ్య, మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్, ఆకుల సుభాశ్, ఆశాడపు మధు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీపీ కావటి రజితా రవీందర్, ఎంపీటీసీలు పొనగంటి సుధర్మ మల్‌హల్ రావు, చెన్నూరి రమాదేవీ మధుకర్, అయిత రమేశ్, బీరెల్లి రాజు పాల్గొన్నారు.


ములుగులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

టేకుమట్ల; గర్మిళ్లపల్లిలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

క్రికెట్ ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

ములుగురూరల్, ఏప్రిల్ 14 : ములుగు జిల్లా కేంద్రంలో ఉచిత క్రికెట్ శిక్షణను వినియోగించుకోవాలని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు దనసరి సూర్య, జై హనుమాన్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి, హెచ్‌సీఏ సభ్యుడు లక్ష్మణ్‌బాబు సూచించారు. ఆదివారం కోచ్, క్రీడాకారులు వారిని ములుగులో కలిశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహన్‌రావు సహకారంతో ఈ నెల 20న ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 18వ తేదీ లోపు https://www.hycricket.org/data-2024-25/summer-camp-apr-2024/sc-regn-inactive.html అనే వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాట్లు అమ్మబడును
★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెం. 9701396797.
NTW-323041

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
★I, REHANA SULTANA W/o. AKBAR HUSSAIN MOHAMMED R/o. 14-7-20, CHAR BOULI Warangal TS Changed My Name As REHANA BEGUM, Henceforth Shall be Known As REHANA BEGUM
NT-339455

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కేసీఆర్ పాలనలోనే దళితులకు ఆత్మగౌరవం

- ఆ వర్గానికి అన్యాయం చేస్తున్న కాంగ్రెస్
- రూ.12 లక్షలతో దళితబంధు వెంటనే అమలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 14 : కేసీఆర్ పాలనలో దళితులకు రూ.10 లక్షలతో దళిత బంధు ఇవ్వడంతో వారు అన్ని రకాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆత్మగౌరవంతో బతికారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించగా గండ్ర ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్నాడన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ రూ.12 లక్షలతో దళితబంధు పథకాన్ని అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీమేరకు దళితబంధు అమలు చేయడమే కాకుండా, ఇటీవల నియోజకవర్గంలో ఎంపిక చేసిన వెయ్యి మందికి వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 500మంది లబ్ధిదారులను డబుల్ బెడ్‌రూమ్‌లకు ఎంపిక చేసి డ్రా ద్వారా ఇంటి నంబర్లు కేటాయిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వారి విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఎం పిక చేసిన వారిలో అనేకమంది దళితులు ఉన్నారని, పేదల ఇండ్ల పంపిణీలో మీ పెత్తనం వద్దని హెచ్చరించారు. ప్రస్తుత కలెక్టర్ సమక్షంలోనే ఎంపిక చేశామని, రాజకీయం చేయాలనుకుంటే తనతో చేయాలని, నిరుపేదలపై కాదన్నారు. జిల్లా కేంద్రంలో రూ.2కోట్లతో అంబేద్కర్ పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే అన్ని కుల సంఘాలకు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేశామని, ప్రభుత్వం మారినంత మాత్రాన అభివృద్ధిథ పనులు జరగాల్సిందేనన్నారు. వాటిని ఆపే హక్కు ఎవరికీ లేదని గండ్ర అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, బీఆర్ఎస్ అర్బన్, మండలాల అధ్యక్షులు కటకం జనార్దన్, పిన్‌రెడ్డి రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పదేళ్లలో బీజేపీ చేసిందేమీలేదు

గణపురం, ఏప్రిల్ 14: కేంద్రంలో బీజేపీ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి చేసిందేమీ లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీలేదన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకపోవడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లేక నష్టపోయారన్నారు. సమావేశంలో ఎంపీపీ కావటి రజితా రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కోఆప్షన్ సభ్యులు చోటే మిహ, ఎంపీటీసీలు పొనగంటి సుధర్మ మలహాల్‌రావు, సాగర్, సొసైటీ చైర్మన్లు గండ్ర సత్యనారాయణరెడ్డి, కన్నెబోయిన కుమార్‌యాదవ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పొట్ల నగేశ్, పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువనసుందర్, నాయకులు తాళ్లపెల్లి భాస్కర్‌రావు, సూరినేని సంపత్‌రావు, ఆలూరి కుమారస్వామి, పిన్నింటి మాధవరావు పాల్గొన్నారు.

గ్రూప్ పరీక్షలకు మూడు నెలల ఉచిత శిక్షణ

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 14 : గ్రూప్ పరీక్షల ఉచిత శిక్షణకు ఎస్సీ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డీ సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ పట్టభద్రులు ఈ నెల 16వ తేదీలోపు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయం, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గండ్ర దంపతులకు శుభాకాంక్షలు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 14 : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిరెడ్డి దంపతుల వివాహ వేడుకలను పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రమేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆర్ ప్రభాకర్ కుటుంబ సభ్యులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు జనార్దన్, కౌన్సిలర్లు మమతా రాయమల్లు, పూలమ్మాపోశయ్య, ఎడ్ల మౌనికాశ్రీనివాస్, రాజు, రవి కుమార్, తిరుపతి, కోఆప్షన్ సభ్యురాలు వజ్రమణి, బీఆర్ఎస్ నాయకులు బీబీచారి, రాములు, కిషన్ రావు, యుగేంద్రాచారి, రాజు, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక అమరవీరులకు నివాళి

ములుగురూరల్, ఏప్రిల్ 14 : విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక అమరవీరులకు జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఆదివారం నివాళులర్పించారు. కార్యాలయ అధికారి అబ్దుల్ రహీమ్ జెండా ఆవిష్కరించారు. ఈ మేరకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నగేశ్, రమేశ్, భార్గవ్, సురేందర్, ధన్‌సింగ్ పాల్గొన్నారు.

మేడిగడ్డ బరాజ్ డౌన్‌స్ట్రీంలో కొనసాగుతున్న అప్రోచ్ పనులు

మేడిగడ్డలో అప్రోచ్ రహదారి పనులు..

మహదేవపూర్, ఏప్రిల్ 14: కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ బరాజ్‌లో సాంకేతిక పరీక్షల నిర్వహణ కోసం అప్రోచ్(మట్టి) రహదారి పనులు నిర్వహిస్తున్నారు. బరాజ్ 7వ బ్లాక్‌లోని పియర్లు కుంగుబాటుకు గురైన విషయం తెలిసిందే. దీనికి గల కారణాలను అన్వేషించేందుకు బరాజ్ 6,7,8 వ బ్లాక్‌ల్లో ఈ ఆర్(ఎలక్ట్రో రెసిస్టివిటీ), జీపీఆర్ పరీక్షలు నిర్వహించారు. కాగా, బరాజ్‌లోని మిగతా 1 నుంచి 5 వ బ్లాక్ వరకు తిరిగి సాంకేతిక పరీక్షలు చేపట్టేందుకు వీలుగా బరాజ్‌లోని డౌన్‌స్ట్రీంలో మట్టి రహదారి పనులు చేస్తున్నారు. త్వరలో ఈ పనులు పూర్తవుతాయని, అనంతరం సాంకేతిక పరీక్షలు ప్రారంభకానున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు వెల్లడించారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

విద్యార్థులతో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

మహదేవపూర్,(కాటారం), ఏప్రిల్ 14 : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన గ్యాడ్యుయేషన్ డే వేడుకలకు ఎస్సై అభినవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్‌ను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. యూకేజీ విద్యార్థులు ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఆదర్శ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఎస్పీకి చల్లా నారాయణ రెడ్డి రాజీనామా

నారాయణ రెడ్డి

మహదేవపూర్,(కాటారం) ఏప్రిల్ 14 : బీఎస్పీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేశానని, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, తన వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మంథని నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు.

లారీ ఢీకొని లైన్‌మెన్‌కు గాయాలు

గణపురం, ఏప్రిల్ 14 : మండలంలోని లక్ష్మీరెడ్డిపల్లి, మురంచపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం లారీ బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న మోరంచపల్లి లైన్‌మెన్ రవీందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రవీందర్‌ను 108 సిబ్బంది భూపాలపల్లి దవాఖానకు తరలించారు.

ముగ్గురి వ్యక్తుల రిమాండ్..

పలిమెల, ఏప్రిల్ 14 : మండలంలోని పంకెన శివారు అటవీ ప్రాంతంలో జంతువుల కోసం ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చిన ముగ్గురి వ్యక్తులను రిమాండ్ చేసి, జైలుకు తరలించినట్లు ఎస్సై తమాషారెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కాటారం మండలకేంద్రానికి చెందిన డోలి వికాస్, గంట రత్నాకర్, గంట కార్తీక్ వారం రోజుల క్రితం పంకెన గ్రామ శివారు ఆటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చుతుండగా, అధికారులు పట్టుకోవడానికి ప్రయత్నించగా, తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. పారిపోయిన వ్యక్తులను పలిమెల పోలీసులు కాటారంలో అరెస్ట్ చేసి, పలిమెల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అటవీ అధికారుల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

పొలం చుట్టూ రక్షణగా షేడ్ నెట్ కడుతున్న రైతు

అడవి పందులతో అన్నదాతకు తిప్పలు

మహదేవపూర్, ఏప్రిల్ 14 : పంట పొలాల్లో అడవీ పందుల సంచారంతో అన్నదాతలు తిప్పలు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అడవి పందుల దాడితో అపార నష్టం వాటిల్లుతోందని రైతులు దిగులు చెందుతున్నారు. మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన సట్ల స్వామి తనకున్న ఎకరంతో పాటు మరో రెండెకరాలు కౌలు తీసుకొని వరిసాగు చేస్తున్నాడు. అడవి పందులు పంట పొలాల్లోకి చొరబడకుండా రక్షణగా కంచె వేసి నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయాడు. ఇప్పటికే అరెకరం మేర పంటకు నష్టం వాటిల్లిందన్నారు. అడవి పందులతో నష్టం వాటిల్లుతున్నదని, అధికారులు వాటి బారి నుంచి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

గోవిందరావుపేట, ఏప్రిల్ 14 : గోవిందరావుపేటలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కొంతం సాంబయ్య (48)కు తీవ్ర గాయాలయ్యాయి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాంబయ్య గోవిందరావుపేటలో జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ములుగు నుంచి పస్రా వైపునకు వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయనకు గాయాలయ్యాయి. చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా, ఆదివారం మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

గోవిందరావుపేట, ఏప్రిల్ 14 : ఆవులను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కమలాకర్ ఆదివారం తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ ఎన్ రవి సిబ్బంది విక్రమ్, మధు, రతన్‌సింగ్‌తో కలిసి ఇప్పలగడ్డ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, మేడారం నుంచి పస్రా వైపు వెళ్తున్న మహేంద్రా బొలెరో వాహనంలో ఎనిమిది ఆవులు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. ములుగు మండలం మల్లంపల్లికి చెందిన డ్రైవర్ ఎండీ తుఫాన్, ఇంచర్ల గ్రామానికి చెందిన మహేశ్, బీ ప్రభు, బుద్దారం గ్రామానికి చెందిన బొచ్చు ప్రభుగా గుర్తించారు. కాగా, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

గోవిందరావుపేట, ఏప్రిల్14: మండలంలోని చల్వాయి గ్రామంలో శ్రీదేవి-భూదేవి సహిత బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెంకటకృష్ణ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ నాగలక్ష్మీఅనిల్‌యాదవ్, మల్లారెడ్డి, రాజు, మాజీ సర్పంచ్ సుదర్శన్, రవితేజ, శ్రీనివాస్‌రావు, స్వామి, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.